క్లుప్తంగా

30 నామపత్రాల ఆమోదం

ఇద్దరి నామినేషన్ల తిరస్కరణ



సత్తెనపల్లి: సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు దాఖలైన నామినేషన్ల పరిశీలనా ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది.రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ సమక్షంలో అధికారులు నామినేషన్లను క్షుణంగా పరిశీలించారు. మొత్తం 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లను దాఖలు చేయగా పరిశీలనలో వైఎస్సార్ సీపీ నుంచి అంబటి రాంబాబు తరఫున నామినేషన్ దాఖలు చేసిన ఎండూరి ఉపేష్ చంద్ర చౌదరి, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుంచి కూరపాటి డేవిడ్ రాజు నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 20 మంది అభ్యర్థులకు సంబంధించిన 30 నామినేషన్లను ఆమోదించారు. వైఎస్సార్ సీపీ నుంచి అంబటి రాంబాబు, టీడీపీ నుంచి కననా లక్ష్మీనారాయణ , కాంగ్రెస్ నుంచి చుక్కా చంద్రపాల్ సహా ఇతరుల నామ పత్రాలను అంగీకరించారు. ఈ నెల 29 మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగియనుంది.

అంకమ్మతల్లి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే నంబూరు



క్రోసూరు: క్రోసూరు కొండ కింద బజారులోని అంకమ్మతల్లి వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరుశంకరరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ, భక్తులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి సత్కరించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



రాజుపాలెం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పల్నాడు జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి హనుమకుమార్ శుక్రవారం పరిశీలించారు. మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, మహిళా ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలకు 5 కాన్పులు ప్రభుత్వ వైద్యశాలలో జరిగేలా చొరవ చూపాలన్నారు. రికార్డులు, రిపోర్టుపై పూర్తి అవగాహనతో మెలగాలన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. .

తొమ్మిది మంది కొత్తపల్లి వలంటీర్ల రాజీనామా



అచ్చంపేట: మండలంలోని కొత్తపల్లికి చెందిన తొమ్మిది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపీడీవో కుసుమకుమారిని కలిసి పత్రాలను అందజేశారు.

ఊటుకూరులో..



ఊటుకూరు(క్రోసూరు): ఊటుకూరు గ్రామానికి చెందిన 15 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా శుక్రవారం రాజీనామా చేసారు. ఈ మేరకు సచివాలయ కార్యదర్శి షేక్ ఖాజావలి కి పత్రాలను అందించారు.

ఓటు విధిగా వేయండి

రుద్రవరం(ముప్పాళ్ళ): త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పౌరులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సత్తెనపల్లి గ్రామీణ సీఐ ఎమ్ .రాంబాబు కోరారు. రుద్రవరంలో శాంతియుత ఎన్నికల నిర్వహణపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న పరిణామాలు పునరావృతం కాకుండా గ్రామస్తులు పోలీసు శాఖకు సహకరించాలని సీఐ కోరారు. ఎన్నికల నేపథ్యంలో యువత వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్సై పీ.హజరతయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్..సర్వమత శ్రేయోభిలాషి

- మత విద్వేషకుల పంచన చేరిన టీడీపీకి బుద్ధి చెప్పాలి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, వేదికపై లోక్‌సభ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సర్వ మత శ్రేయోభిలాషి అని రాష్ట జల వనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ ఎత్తివేస్తామని ప్రముఖ పార్టీల నాయకులు ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాంటి మతోన్మాద శక్తులను ఓడించాలని, దాని పంచన చేరిన టీడీపీకి బుద్ధి చెప్పాలని అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి క్రైస్తవ సంఘ కాపరుల సమావేశాని అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ లు హాజరయ్యారు. జోసఫ్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ముస్లింలకు, క్రిస్టియన్లకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడం శ్రేయస్కరం కాదన్నారు. లౌకిక రాజ్యంలో మత స్వేచ్ఛ ప్రాథమిక హక్కని ఆయన అన్నారు. దానికి భంగం కలిగేలా ఎవరూ ప్రవర్తించకూడదని స్పష్టం చేశారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల పండుగలను సమానంగా నిర్వహించి జీవనం సాగిస్తున్న సంస్కృతి ఎప్పటి నుంచే వస్తుందన్నారు. నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు, క్రిస్టియన్ల అభివృద్ధికి కృషి చేశామన్నారు. తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని, నియోజకవర్గంలో మందిరాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

చంద్రబాబు నోరు మెదపరెందుకు : అనిల్ కుమార్ యాదవ్

ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ బీజేపీ నాయకులు చేస్తోన్న ప్రకటనలపై చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించడం లేదని నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి చేసే ప్రతి పనిని భూతద్దంలో వెతికి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. నమ్ముకున్న సిద్ధాంతంకోసం పేదల పక్షాన జగన్‌మోహన్‌రెడ్డి నిలబడ్డారని, మీ అందరూ మంచి మనసుతో దీవిస్తే ఈ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందని అభ్యర్థించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని తిరిగి నిలబెట్టాలన్నారు. నియోజక వర్గంలో కల్యాణ మండపం నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబూరావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలక జైపాల్, క్రైస్తవ సంఘ కాపరులు తది తరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న క్రైస్తవ సంఘ కాపరులు

కూటమి పార్టీలు మనకవసరమా?

- చిగురుపాడు, కోగంటివారిపాలెం, అంబడిపూడిలలో నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం
- గ్రామస్తుల అపూర్వ ఆదరణ



చిగురుపాడులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పాలనపట్ల ప్రజలంతా సంతృప్తికరంగా ఉన్నారని, అబద్ధపు హామీలతో మోసం చేసే కూటమి పార్టీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన హామీని బుట్టదాఖలు చేసే చంద్రబాబు మనకు అవసరమా ఆలోచించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని చిగురుపాడు, కోగంటివారిపాలెం, అంబడిపూడి గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలనుంచి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. బైకు ర్యాలీలతో ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే అన్ని వీధుల్లో తిరుగుతూ ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని ఆయా రంగాలలో గణనీయమైన మార్పుల్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గతంలో పాఠశాలలు ఎలా ఉండేవి, ఇప్పుడెలా ఉన్నాయో పోల్చిచూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకటో తేదీనే అవ్వాతాతలు పించను అందాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు. చంద్రబాబు మాయలో పడి మోసపోవద్దన్నారు.మంచి జరిగిందనుకుంటేనే ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, తాత్కాలిక ఎంపీపీ గంగసాని నరశింహారెడ్డి, వ్యవసాయ యూనివర్శిటి మాజి డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సొసైటి మాజీ ఛైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, అచ్చంపేట సర్పంచ్ కంబాల వీరబాబు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆకుల కోటేశ్వరరావు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ సీహెచ్ ఎస్ ఆర్ కే సాయిరెడ్డి, మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి, అంబడిపూడి మాజీ సర్పంచ్ జవహర్‌బాబు, సొసైటి అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వంలో అంబటి సతీమణి

- సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకే పట్టం కట్టండి
- పట్టణం ఏడోవార్డు ప్రచారంలో అభ్యర్థించిన అంబటి విజయలక్ష్మి



పట్టణంలోని ఏడో వార్డులో ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉందని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించిన ఘనత ఆయనకే దక్కు తుందని మంత్రి అంబటి రాంబాబు సతీమణి అంబటి విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని ఏడో వార్డులో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. అవ్వా, తాతలు సంతోషంగా ఉండాలన్నా, చిన్నారులకు బంగారు భవిత రావాలన్నా మళ్ళీ జగనే రావాలని ప్రజలను కోరారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజారోగ్యంతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ఆయన చూపిన చొరవ ఎనలేనిదన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. అమూల్యమైన రెండు ఓట్లలో ఒకటి అంబటి రాంబాబుకు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ కు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పలకరిస్తూ..అభివృద్ధిని వివరిస్తూ..

ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబటి సతీమణి విజయలక్ష్మి వార్డులో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ అభ్యర్థించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, మున్సిపల్ ఛైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి, పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, దేవరశెట్టి రవికుమార్, కోఆప్షన్ సభ్యులు కొణతం స్వాతి, నాయకులు గుంటూరు మేస్త్రీ షేక్ జానీ, గఫూర్, శిరిగిరి వెంకట్రావు, మహిళలు ఉన్నారు.

మంత్రి అంబటికి క్రైస్తవ సంఘ కాపరుల ఆశీర్వాదాలు



మంత్రి అంబటి రాంబాబుతో నాయకులు, పాస్టర్లు,సంఘ కాపరులు



మంత్రి అంబటి రాంబాబును ఆశీర్వదిస్తున్న పాస్టర్లు, సంఘ కాపరులు

సత్తెనపల్లి: సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబును నియోజక వర్గంలోని క్రైస్తవ సంఘాల పాస్టర్లు ఇతర సంఘ కాపరులు శుక్రవారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మందిరాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం, క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ ఇతర అంశాలు ఆయనతో చర్చించారు.

వైఎస్సార్ సీపీనే మరోసారి అధికారంలోకి వస్తుందని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి అంబటి వారికి భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో దేవుని దీవెనలు మంత్రి అంబటి రాంబాబుకు ఉండాలని వారు ప్రార్థించి ఆశీర్వదించారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, నాయకులు జూపల్లి పాల్, పాస్టర్లు, సంఘ కాపర్లు ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో తల్లీ తనయ

- హసనాబాద్ ఎన్నికల ప్రచారంలో నంబూరు శంకరరావు సతీమణి, కుమార్తె
- మరోసారి అవకాశమివ్వండంటూ అభ్యర్థన





హసనాబాద్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నంబూరు వసంతకుమారి, తులసిరమా

హసనాబాద్(క్రోసూరు) : హసనాబాద్ సంక్షేమాభివృద్ధికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అహర్నిశలు కృషి చేశారని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలంటూ ఆయన సతీమణి వసంతకుమారి, కుమార్తె తులసి రమా కోరారు. హసనాబాద్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో తల్లీకుమార్తె జోరుగా పాల్గొన్నారు. ఈ ఐదేళ్లలో గ్రామాభి వృద్ధికి రూ.,8.26 కోట్ల నిధులు అందించడం జరిగిందన్నారు. అలాగే ఇంటింటా సంక్షేమపథకాలు చేరేలా ఎమ్మెల్యే నంబూరు కృషి చేశారన్నారు. మరోసారి నంబూరు శంకరరావుకు విజయం చేకూర్చాలని వారు కోరారు.ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థిగా పి.అనిల్ కుమార్‌యాదవ్‌ను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలంటూ స్థానికులను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వెళ్లిన వసంతకుమారి, తులసి రమాలకు స్థానిక మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీలోకి ఊటుకూరు,దొడ్లేరు, హసనాబాద్ టీడీపీ కార్యకర్తలు

ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో చేరిక



ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో వైఎస్సార్ సీపీలో హసనాబాద్ టీడీపీ కార్యకర్తలు,



తాళ్లచెరువులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో మరియదాసు, ప్రసాద్



ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, సమక్షంలో సొంతగూటికి చేరిన పార్టీ నాయకులు



పార్టీలో చేరిన దొడ్లేరు కార్యకర్తలు

క్రోసూరు: మండలంలోని ఊటుకూరు, దొడ్లేరు, హసనాబాద్ గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు వారికి కండువా కప్పి స్వాగతించారు. ఊటుకూరు నుంచి షేక్ సద్దాంహుస్సేన్, షేక్ నాగుల్ షరీఫ్ ఉన్నారు. దొడ్లేరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గుడిపూడి సైదా, ఖాసింసైదా, సయ్యద్ సుభాని, షేక్ షాంషీర్‌సా, వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. అలాగే హసనాబాద్ నుంచి పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీ బాట పట్టారు. పార్టీలో చేరిన వారిలో గుడిగురువా స్వాములు, వెంకటేశ్వర్లు, నారాయణ, నాగయ్య,పూర్ణ, ఏడుకొండలు, శ్రీను, కోటేశ్వరరావు, నరసింహారావు, నరసయ్య, చిన్న వెంకటేశ్వర్లు, సాంబయ్య, బ్రహ్మయ్య, సిదాయిష్, శ్రీదర్,బాబు, బాజీ, శ్రీను, ఆది, నారాయణ, సాయికుమార్, కోట్లు,వెంకట్రావు తదితరులున్నారు.

జోరుగా చేరికలు

వైఎస్సార్ సీపీలో కొనసాగుతున్న చేరికలు

అచ్చంపేట : మండలంలో ప్రతిరోజు టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. తాళ్లచెరువుకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు మరియదాసు, ప్రసాద్‌లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చే రారు. మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, గ్రామ సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మా చిన్నపరెడ్డి, జెసిబి మర్రెడ్డి తదితరులున్నారు.

అచ్చంపేటలో.....

అచ్చంపేటలో టీడీపీకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనయుడు నంబూరు కళ్యాణచక్రవర్తి సమక్షంలో 25న చేరారు. వారికి కళ్యాణ్‌చక్రవర్తి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. దావూల్‌సా, మీరాబీ, నాగులు, షకీలా, సుభాని, ఆబేదా, బేగం, హసన్‌వలి, గోపిభాష, బడేబి, అలే సైదా, హుస్సేనమ్మ, బడేషా, సైదాబి, హుస్సేన్‌బి, నాగుల్‌బి, అమీర్ తోపాటు పలువురు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

సొంతగూటికి చేరారు

పెదకూరపాడు: ఇటీవల టీడీపీలో చేరిన 75 తాళ్లూరు, పెదకూరపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మళ్లీ శుక్రవారం సొంతగూటికి చేరుకున్నారు. 75 తాళ్లూరు లో పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 75త్యాళ్లూరు పెదకూరపాడుకు చెందిన కొల్లి బ్రహ్మరెడ్డి, పేరిశెట్టి కృష్ణలు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

కన్నా ఎదుటే కలహాలు

టీడీపీలో బయటపడ్డ వర్గ విభేదాలు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): నన్ను పిలిచి అవమానిస్తారా...అంటూ సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ చాగంటివారిపాలెంలోని టీడీపీ శ్రేణులపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో కన్నా పాల్గొన్నారు.అయితే ఇదే ఊరిలో ఇరువర్గాల మధ్య ప్రచార విషయంలో పంతం కన్నాకు కోపం తెప్పించింది. గ్రామానికి చెందిన మధిర రామ్మోహనరెడ్డి, మారూరి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిల మధ్య గత కొంత కాలంనుంచి విభేదాలున్నాయి. మండల స్థాయి టీడీపీ నేతలు వీరి మధ్య సఖ్యత కుదిర్చి గ్రామంలో పర్యటన ఏర్పాటు చేశారు. సాఫీగా సాగుతుందనుకుంటే ప్రచారం ఆరంభం బీసీ కాలనీ నుంచే మొదలవ్వాలంటూ మధిర రామ్మోహనరెడ్డి పట్టుబట్టగా, ముఖ్య నేతలను కలిశాకే ప్రచారం ప్రారంభిద్దామంటూ మరో వర్గం పట్టుబట్టింది. కన్నా లక్ష్మీనారాయణ ఎదుటే ఇరువర్గాలు వాగ్వివాదానికి దిగారు దీంతో మీరు అక్కడ చెప్పిందేమిటి...ఇక్కడ చేస్తున్నదేమిటీ అంటూ కన్నా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో ఓ వర్గం ప్రచార ర్యాలీలో పాల్గొనకుండానే అలిగి వెళ్లి పోయారు. చేసేదేమిలేక మరో వర్గం నేతల మధ్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రచార పర్వం ముగించుకొని వెళ్ళిపోయారు.

వైఎస్సార్ సీపీతోనే మైనారిటీల అభివృద్ధి



మాట్లాడుతున్న ఎస్ఎం జియా ఉద్దీన్

అమరావతి: దివంగత మహానేత రాజశేఖరరెడ్డి ముస్లింసోదరులకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పిస్తే నేడు జగనన్న మైనారిటీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ అవకాశాలతో పాటు అభివృద్ధికోసం ఎన్నో పథకాలను అమలు చేశారని పెదకూరపాడు నియోజక వర్గ పరిశీలకులు ఎస్ఎం జియాఉద్దీన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి మండలం నుంచి 400 మంది ముస్లిం సోదరీమణులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అమరావతి మండలంలో ఇప్పటికే నాలుగు షాదీఖానాలు అందుబాటులో వచ్చాయన్నారు. పేదల పక్షాన నిలబడిన జగనన్న ను ఓడించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ అనైతిక పొత్తులు పెట్టుకున్నాయని విమర్శించారు. కేంద్రమంత్రి పీయూష్‌గోయెల్ ముస్లిం రిజర్వేషన్లపై మాట్లాడిన తీరు బాధాకరమన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు ఈ విషయమై తమ విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ హష్మీ, పార్టీ నాయకులు నంబూరు బాబూరావు, మైనారిటీ నాయకుడు షేక్ ఆదాం పాల్గొన్నారు.

పేదల తలరాతలు మార్చే ఎన్నికలివి

- మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- అభివద్ధి సంక్షేమ పాలనకు పట్టం కట్టండి
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, లోక్‌సభ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్
- పణిదం,అబ్బూరు, దీపాలదిన్నెపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పణిదంలో మంత్రి అంబటి, లోక్‌సభ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు దిష్టి తీస్తున్న మహిళ



ప్రత్యేక ప్రార్థనల్లో..

సత్తెనపల్లి: ఈ ఎన్నికలు పేదల తలరాతలు మార్చేవని , ప్రజలు అప్రమత్తంగా ఉండి మేలుచేసే జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాకారమైందని వారన్నారు. . సత్తెనపల్లి మండలం పణిదం, అబ్బూరు, దీపాలదిన్నెపాలెం గ్రామాల్లో శుక్రవారం నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి గ్రామీణులకు సుపరిపాలన అందించి మహాత్ముని కలను సీఎం జగన్ సాకారం చేసారన్నారు.

ఫ్యాన్‌కు ఫ్యాన్సవ్వాలి: అనిల్ కుమార్ యాదవ్

ఇకపై రాష్ట్రంలో ప్రజలంతా ఫ్యాన్ కు ఫ్యాన్స్ గా మారి పోతారని ఎంపీ అభ్యర్థి మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపైవేసి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి రాంబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, నార్త్ అమెరికా ప్రతినిధి పండుగాయల రత్నాకర్, గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబురావు, జిల్లా గ్రంధాలయాల సంస్థ మాజీ ఛైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి, , మండల నాయకులు షేక్ ఎలవర్తిపాటి ఇస్సా, సంకటి శ్యాంసన్, నాయకులు పంచుమర్తి అప్పారావు, వేమవరపు బుల్లిబాబు, సుంకర ఇన్నమ్మ, పల్లె పోగు రాహేలమ్మ, బొడ్డు నాగేశ్వరరావు, కూచిపూడి సైమన్, సయ్యద్ నబీ, పంచుమర్తి రంగ, గొలధారి అన్నపూర్ణమ్మ, తక్కెళ్ళపాటి ప్రసాద్, మానకొండ సత్యం, చింతపల్లి నాగయ్య, విప్పర్ల కొండలు, యానాదిరావు, కటకం లక్ష్మీనారాయణ, పొరుపల్లి రాధాకృష్ణ, పాటిబండ్ల రవి, పార్టీ నాయకులు, కార్య కర్తలు, పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు సత్కారం

అభినందించిన ఆర్టీసీ సిబ్బంది



ఉద్యోగుల సన్మానంలో డీఎమ్ జీఎస్‌వీవీకే కుమార్, పర్యవేక్షకులు, సమాఖ్య నాయకులు

సత్తెనపల్లి: విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన ఆర్టీసీలోని ఐదుగురు ఆదర్శ ఉద్యోగు లకు శుక్రవారం డిపో ఆవరణలో సత్కరించారు. ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఇరువురు డ్రైవర్లు ఇంధన ఆదా విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. షేక్ కరీముల్లా, డీఎస్ రావులు ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచారు. అత్యధిక లక్ష్య సాధన విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కండక్టర్లు ఎమ్.వి.రావు షేక్ షంషుద్దీన్, టి.కె. రావులను డిపో మేనేజర్ జీఎస్ వీవీకే కుమార్ సత్కరించి నగదు బహుమతులను అందించారు.

11 ఆమోదం..15 తిరస్కరణ

పెదకూరపాడు: పెదకూరపాడు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిత్వానికి దాఖలైన నామినేషన్లను శుక్రవారం రిటర్నింగ్ అధికారి శ్రీరాములు ఆధ్వర్యంలో పరిశీలించారు. 26 మంది అభ్యర్థులు 51సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా అందులో 11 మంది నామపత్రాలను ఆమోదించామని, మిగిలిన 15 నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్వో తెలిపారు. ఆమోదించినవాటిలో వైఎస్సార్ సీపీ తరఫున నంబూరు శంకరరావు తోపాటు మిగతా పార్టీల ప్రతినిధులున్నారు.

బీసీలంతా జగనన్న వైపే



సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ విభాగం మాజీ అధ్యక్షుడు కోపూరి సునీల్‌కుమార్

అమరావతి: గత టీడీపీ పాలనలో బీసీలు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని, జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రాజ్యాధికారంలో వారికి సింహభాగం కలిపించారని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ విభాగ మాజీ అధ్యక్షుడు కోపూరి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ రాజకీయంగా, సామాజికంగా బీసీలకు సముచిత స్థానమిచ్చి, అభివృద్ధికి కృషి చేశాడన్నారు. అర్హతే ప్రామాణికంగా అనేక పదవులను కట్టబెట్టి, బీసీలను గౌరవించిన ఏకైక వ్యక్తి జగన్ మోహనరెడ్డి అన్నారు. అలాగే ఈ ఎన్నికల్లోనూ పేద బీసీ లకు శాసన సభ, లోక్‌సభ సీట్లిచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావును నర్సారావుపేట పార్లమెంటుకు అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించా ల్సిన బాధ్యత బీసీలందరిపై ఉందన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి అలా లక్ష్మీనారాయణ, బీసీ విభాగం నాయకులు కోపూరి సుధాకర్, మైనార్టీ విభాగం నాయకులు షేక్ ఆదాం తదితరులు పాల్గొన్నారు.